టీడీపీ అధికారంలోకి వస్తే అంగన్వాడీ సమస్యలను పరిష్కరిస్తాం

దొంగ నిద్ర పోతున్న జగన్ ప్రభుత్వానికి అంగన్‌వాడీ బుద్ధి చెప్పాలి... ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కారం చేస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో కనీస వేతనాలు చెల్లించాలంటూ నిరసనలు చేస్తున్న అంగన్వాడీలకు అశోక్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తరుపున తన సంపూర్ణ మద్దతు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి బుడత మధుసూదన్ యాదవ్ టిడిపి మండల అధ్యక్షులు మార్తాలా సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

రాజకీయ పార్టీలకు ఈవీఎం మాక్ పోలింగ్ పై అవగాహన

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ఆర్డిఓ పాలపర్తి జాన్ ఇర్విన్ బుధవారం సాయంకాలం ఈవీఎం పనితీరు, మాక్ పోలింగ్ పై అవగాహన కల్పించారు. మాక్ పోలింగ్ ప్రక్రియలో అభ్యర్థికి ఓటు వేశారనేది తెలుసుకోవచ్చని అభ్యర్థికి ఎన్ని ఓట్లు వేశారనేది... వివి ప్లాట్‌లోని స్లిప్పుల లెక్కింపు వివరాలను రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు. తహసిల్దార్ లింగాల లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, వైసీపీ పట్టణ అధ్యక్షులు సానికొమ్ము రంగ నాయకుల రెడ్డి, సీపీఎం పట్టణ కార్యదర్శి పిసి కేశవరావు, తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమన్వయకర్త దొడ్డ చిన్న వెంకటసుబ్బారెడ్డి, కనిగిరి బార అసోసియేషన్ ప్రెసిడెంట్ పాశం పిచ్చయ్య, వై బాలనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర రైతాంగానికి జరిగిన నష్టాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందాలి
- బాధిత రైతాంగ ఎంపికలు పారదర్శకత ఉండాలి
- రైతాంగ సమస్యలను గాలికి వదిలేసిన జగన్
- తక్షణ సాయం కింద కేంద్రాన్ని రూ.1000కోట్లు డిమాండ్ చేయాలి
- రాష్ట్ర పరిహార సాయం కింద రూ.10 వేల కోట్లు డిమాండ్ చేయాలి
- డిజాస్టర్ మెనేజ్‌మెంట్ శాఖను హోం శాఖ మంత్రి నుండి రెవెన్యూ శాఖ మంత్రికి బదిలీ చేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్

ధర్నాలో మాట్లాడుతున్న ఈశ్వరయ్య

ఒంగోలు ఫోటో:21:

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను జాతీయ విపత్తుగా గుర్తించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరువు మండలాలను పారదర్శకంగా గుర్తించాలని, మీచాంగ్ తుపాన్‌తో నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమా నికి ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు అధ్యక్షత వహించారు. ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జి ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకపక్క కరువు తాండవిస్తూ, మరొక తుపా న్‌తో రైతాంగం నష్టపోతుంటే ముఖ్యమంత్రి జగన్‌కు ఇవేవీ పట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలను నమ్మించడమే లక్ష్యంగా పెద్ద పెద్ద హామీలను ప్రజలకు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తన అసలు స్వరూపాన్ని బహిర్గతం చేశారన్నారు. 18 సంవత్సరాల కిందట ప్రారంభమైన వెలుగొండ ప్రాజెక్టు ఇప్పటికీ నిర్మాణం కొనసాగుతూనే ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూరైన తర్వాతే 2024 ఎన్నికలకు వెళ్తాను అన్న జగన్ అందుకు తగిన విధంగా నిధులు కేటాయించడం లేదన్నారు. దీంతో ప్రాజెక్టు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న తీరుగా నిర్మాణం సాగుతుందన్నారు. దీంతో జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో సాగునీరు లేక, ప్రజలకు మూగజీవాలకు తాగునీరు లేక కరువు తాండవిస్తుందన్నారు. అదే స్థాయిలో తూర్పు ప్రకాశం జిల్లాలో ఏడాది క్రితం గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడో నెంబర్ గేట్ కొట్టుకుపోయిన ఇప్పటివరకు నిర్మించలేదన్నారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా రెండో నెంబర్ గేట్ కూడా కొట్టుకుపోయి ప్రాజెక్టులోని నీరంతా సముద్రం పాలైందన్నారు. దీంతో ప్రాజెక్టు కింద ఉన్న 85 వేల ఎకరాలు సాగు భూమికి నీరు లేదన్నారు. అంతేకాకుండా ఒంగోలు అద్దంకి పట్టణాల ప్రజలకు తాగునీరు కూడా ప్రశ్నార్థకంగా మారింది అన్నారు. 19 జిల్లాలలో 470 మండలాలలో కరువు నెలకొని ఉంటే కేవలం 7 జిల్లాలలో 13 మండలాలలో మాత్రమే కరువు ఉందని కేంద్రానికి నివేదిక పంపడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి వద్ద ఉండవలసిన డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ హోం మినిస్టర్ వద్ద ఉండటం వల్లే ఇటువంటి తప్పిదాలు జరుగుతున్నాయని విమర్శించారు. రైతాంగానికి భరోసా కల్పించలేని రైతు భరోసా కేంద్రాలు ఎందుకని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలను కాదు ప్రజలంతా జగన్ స్థానం మార్చాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ జగన్ తన ఆర్థిక బలాన్ని, అంగబలాన్ని అనవసరమైన విషయాలలో ప్రదర్శిస్తున్నాం న్నారు. తాను అధికారంలోకొస్తే ఏడాదిలోపు వెలుగొండ ప్రాజెక్టు నిర్మించి ప్రారంభిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన జగన్ తన అధికారం పూర్తవుతున్నప్ప టికీ ఇప్పటికీ ప్రాజెక్టు నిర్మాణం ఒక్క అడుగు ముందుకు పడలేదు అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం జగన్ ఎంత నిధులు కేటాయించారో, ఎంత ఇచ్చారో, ఎంతమంది నిర్వాసితులకు పునరావాసం కల్పించారో, ఎంతమంది భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అందించారో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ తుఫాన్ ప్రమాద హెచ్చరి కలు ఒకవైపు వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న ఎటువంటి చర్యలు ముఖ్యమంత్రి చేపట్టలేదన్నారు. లతా నాలుగున్నర సంవత్సరాల కాలంగా వినుకొండ ప్రాజెక్ట్ కోసం ముఖ్యమంత్రి ఏం చేశారో చెప్పాలన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు ఏర్పాటు చేయడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీపీఎం ఒంగోలు నగర కార్యదర్శి జి. రమేష్ మాటా డుతూ ప్రతి రైతుకు నష్టపరిహారం అందే వరకు ఉద్యమం ఆగదు అన్నారు. సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకురాలు లలిత కుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రికి వ్యవసాయం పట్ల, రైతాంగం పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ జిల్లాలో రైతాంగాన్ని ఆదుకోవడంలో, కరువు భార్యని పడకుండా చర్యలు తీసుకోవ డంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమరెడ్డి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవధి సుబ్బారావు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ యాసిన్,కొత్తకోట వెంకటేశ్వర్లు, ఎస్ డి సర్దార్, గద్దల బాలకోటయ్య, గద్దల రవి,ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పోలవరపు వెంకట రామయ్య, సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : పారిశుద్ధ నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ అన్నారు. గురువారం పట్టణంలోని 8వ వార్డులోని బాదుల వారి వీధిలో పర్యటించి ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురికి నీరుతో దుర్వాసన, చెత్త చేదారంతో కంపు కొడుతు ఇబ్బంది పడుతున్నామని పలు మార్లు మున్సిపాలిటీ మరియు సచివాలయం శానిటేషన్ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాస్మిన్ ఆజాద్, శానిటరీ సెక్రటరీ లోకేష్, మున్సిపల్ కార్మికులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఆర్ ఎఫ్ చేక్కుపంపిణీ

విశాలాంధ్ర-దర్శి : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 80 వేల రూపాయల చెక్కును స్థానిక శాసన సభ్యులు డాక్టర్ మద్ది శెట్టి వేణుగోపాల్ గురువారం దర్శి పుట్టబజార్‌కి చెందిన ఎస్‌కె మస్తాన్‌బికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరిగిందని ఆరోగ్యశ్రీ విభాగంలో వైద్య సేవ అందించిన వారికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యువగళం విస్తృత సమావేశంలో వెలిగండ్ల నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : యువగళం కనిగిరి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం గురువారం పామూరులో మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇన్‌ఛార్జ్ ఉగ్ర ఆధ్వర్యంలో యువ గళం ముగింపు సభ ఉమ్మడి విజయనగరం జిల్లా భోగా పురం మండలం పోలపల్లి గ్రామంలో భారీ స్థాయిలో నిర్వ హించనున్నందున ఈ సమావేశం నిర్వహించారు. వెలిగండ్ల మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియో జకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, వెన్న రమణారెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని సట్టుమడుగు గ్రామానికి చెందిన పాస్టర్ దానం గుండె ఆపరేషన్ చేయిం చుకొని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి గురువారం దానం ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మార్క్ రామ సుబ్బారెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి పరామర్శించారు.

శ్రీనివాసులకు నివాళులర్పించిన గంగసాని

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని సత్రం బజార్‌కి చెందిన నీరుకట్టు శ్రీనివాసులు ఇటీవల మృతి చెందారు. గురువారం దశదిన కర్మ జరిగింది. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గంగాసాని హుస్సేన్‌రెడ్డి పాల్గొని శ్రీని వాసులు చిత్రపటానికి నివాళులర్పించారు. తూర్పు కట్ట కిందిపలి సర్పంచ్ నీరుకట్టు శ్రీనివాసులు, తూర్పు కట్ట కిందిపలి మాజీ సర్పంచ్ నీరుకట్టు హరిబాబు, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు నీరుకట్టు నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, యస్.టి సెల్ మండల కన్వీనర్ శ్రీరామ శ్రీనివాసులు, పెద్దిశెట్టి మాల్యాద్రి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

వివాహ వేడుకల్లో దారపనేని

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కోడి గుంపల గ్రామ సర్పంచ్ పునుగుపాటి మాల్యాద్రి, చిన్నమ్మ దంపతుల కుమారుడు దామోదరరావు, అనూషల వివాహ మహోత్సవం పట్టణంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

కనకదుర్గమ్మ అమ్మవారి సేవలో ఆకుపాటి

విశాలాంధ్ర-పామూరు : ఇంద్రకీలాద్రీ కొండపై వెలిసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మ వారిని పామూరు పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ గురువారం సందర్శించు కున్నారు. ఆలయ మర్యాదాలతో వేద పండితులచే ఆశీర్వాదం, తీర్థప్రసాదాలు ఆకుపాటికి అర్చకులు అందజేశారు. పెండ్లి నాగరాజు, పండమనేని నాగేంద్ర నాయుడు, వల్లం విజయ్ రాయల్, ఆవుల నారాయణ, తదితరులు ఆకుపాటి వెంట ఉన్నారు.

అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి రెండు సంవత్సరములు గడుస్తున్న ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో ఆవరణలో నిర్వహిస్తున్న సమ్మె రెండవ రోజు కు చేరుకున్న సందర్భంగా సీపీఐ పార్టీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే తెలంగాణకు మించిన వేతనాలు ఇస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్వాడీలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు జరిగే పోరాటాలకు సీపీఐ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వ పాలన సాగిస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలంగా అపస్మృతంగా ఉన్న అంగన్వాడి సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ఆయన ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు అంగన్వాడీలంతా ఐక్యంగా ఉద్యమించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమ పథకాలు

- కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్.
- ఎంపీపీ, జడ్పిటిసి, సచివాలయ కన్వీనర్ బీసీ సెల్ అధ్యక్షులు, సింగిల్ విండో డైరెక్టర్ గైర్హాజరు

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని కనిగిరి శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని రామగోపాలపురం పంచాయతీలో గడప గడప మన ప్రభుత్వం నిర్వహిం చారు. ప్రజలతో మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మారినా ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చిన ఏకైక ముఖ్య మంత్రి మన జగనన్నని రాబోవు 20 24లో జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందామని కనిగిరిలో కూడా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి మండలాన్ని పరిపాలిస్తున్న మండల అధ్యక్షులు రామణ మహాలక్ష్మమ్మ, జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జడ్పిటిసి రామణ తిరుపతిరెడ్డి, అంకిరెడ్డి పలువురు గైర్హాజరయ్యారు. రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నెంబర్ పెరుగు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ, నాగూర్ యాదవ్, జార్జి మెమోరియల్ చారిట బుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవా సహాయం, కుప్పనబోయిన వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు స్టడీ మెటీరీయల్ పంపిణీ

స్టడీ మెటీరీయల్ పంపిణీ చేస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి..

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక జడ్‌పీ ఉన్నత పాఠశాలలో 175 మంది 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి గురువారం అందజేశారు. ప్రతి విద్యార్థి స్టడీ మెటీరియల్ చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాల న్నారు. బూచేపల్లి వెంకా యమ్మ సుబ్బారెడ్డి ట్రస్ట్ ద్వారా ప్రతి ఏడాది పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. 1035 మంది విద్యార్థులు గల తమ పాఠశాల వేదిక ప్రాంగణంలో విద్యార్థులు కూర్చునేందుకు ఫ్లోరింగ్ చేయించాలని హెచ్‌ఎం రామాంజనేయులు కోరటంతో స్పందించిన ఆయన తప్పక ఫ్లోరింగ్ చేయిస్తామని, జడ్‌పీ నిధులతో డైనింగ్ హాల్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కోఆప్షన్ షేక్.గఫార్, ఎంపీటీసీలు గుంటు అజయ్, పాల్గొన్నారు.త

ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని ఇండియన్ గ్యాస్ నిర్మల ఇండియన్ గ్యాస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ కార్యక్రమమం ఇండియన్ గ్యాస్ మేనేజర్ బాలాజీ నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మమత విచ్చేసి గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేశారు. కనెక్షన్ తీసుకోవడం మాకు ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు తెలియజేశారు. గ్రామ అధికారులు సర్పంచ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

373 మందికి ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక కుమ్మరాంకట్ట సెంటర్ నందు డాక్టర్ బ్రహ్మానందరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో మండలంలోని గడికోట గ్రామంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు డాక్టర్ బ్రహ్మానందం తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 373 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింద న్నారు. ఉచిత మెగా వైద్య శిబిరంలో ఓపి 373మందికి, ఐ ఆపరేషన్-54 మంది, ఈ ఎన్ టి సర్జరీస్-5 మంది, జనరల్ సర్జరీస్-03మంది, ఆర్తో ఆపరేషన్ 04 మంది, గైనిక్ సర్జరీ 2 మందికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా అందజేశామని ఆయన అన్నారు. వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం అందజేసిన మద్దిశెట్టి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం వెంకటాచలం పల్లి గ్రామంలో నీలంపాటి అమ్మవారి గుడికిశాసన సభ్యులు డాక్టర్ మద్ది శెట్టి వేణుగోపాల్ అన్నారు.25 వేల రూపాయలను ఆ గ్రామ దేవస్థాన కమిటీ వారికీ అందజేశారు.ఈ కార్య క్రమంలో పలువురు గ్రామ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పామూరులో రోడ్ షో : టీడీపీ

విశాలాంధ్ర-పామూరు : బూటకపు సంక్షేమ పథకాలతో అవినీతి అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని రాబోయే 2024 బంగాళా ఖాతం లో కలపాలని కనిగిరి మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, పందిటి హరీష్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

16 మంది జూదరుల అరెస్టు, నగదు స్వాధీనం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం చల్లగిరిగల, నందన మారెళ్ళ గ్రామ పొలాల్లో పేకాట శిబిరాలపై గురువారం పోలీసులు దాడులు చేశారు. ఎస్సై కే మాధవరావు ఆధ్వర్య ంలో పోలీస్ సిబ్బంది చల్లగిరిగల గ్రామ పొలాల్లో పేకాడు తున్న 6 మంది జూదరుల నుంచి రూ.3970, నందన మారెళ్ళ గ్రామ పొలాల్లో పేకాడుతున్న పదిమంది జూదరుల రూ.10,240 స్వాధీనం చేసుకున్నారు. పక్క సమాచారంతో దాడులు నిర్వహించిన పోలీసులు 16 మంది జూదరులను స్వాధీనం చేసుకున్న నగదును శుక్రవారం కోర్టులో ఉంచుతు న్నట్లు పోలీసులు తెలిపారు.

మీ చౌంగు తుపాన్ వల్ల దెబ్బతిన్న మిరప పంట పరిశీలన

విశాలాంధ్ర-కురిచేడు : మిచౌంగ్ తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీల నిమిత్తము ఉద్యాన అధికారి సంధ్య కురిచేడు మండలంలో ఉన్న మిరప పంటలు వేసిన కొన్ని గ్రామాల మిరప పంటలను క్షేత్రస్థాయిలో పొట్లపాడు పేరు ముట్లపాలెం అగ్రహారం పరమటయపాలెం పొలాలలో తిరిగి మిరప పంట నష్ట నష్టాన్ని నష్టపోయిన రైతులను వివరాలు సేకరించారు. ఆమె రైతులతో మాట్లాడి విషయాలు తెలుసుకుని రైతుల పేర్లు సేకరించారు. వీరి వెంట ఉద్యాన విస్తరణ అధికారి ధనలక్ష్మి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు నష్టపోయిన రైతులు ఉన్నారు.

మంత్రి సురేష్‌కు యర్రగొండపాలెం టిక్కెట్టు కేటాయించాలి

- పదవులకు రాజీనామాలు చేస్తాం
- వైసీపీ నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర-మార్కాపురం : యర్రగొండపాలెం నియోజక వర్గం కోసం నిరంతరం పని చేస్తున్న శాసనసభ్యులు, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండేపి నియోజకవర్గానికి ఇన్ ఛార్జిగా నియమించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఆయనను ఇక్కడే ఉంచి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టే కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వైపాలెం నియోజక వర్గానికి పలు వురు ఎంపీపీలు, జడ్పీటీసీలు పార్టీ మండలాల అధ్యక్షులు అన్నారు. గురువారం మధ్యా హ్నాం స్థానిక జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీలు కోట్ల సుబ్బారెడ్డి, డి కిరణ్‌గౌడ్, జడ్పీటీసీలు వై చలమారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, గంటా రమణారెడ్డిలు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి వైపా లెం నియోజకవర్గ ప్రజలతో మమేకమైన మంత్రి సురేష్‌ను కొండేపి నియోజకవర్గానికి ఇన్ చార్జిగా కేటాయించ డాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. వైపాలెం నియోజకవర్గ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజల మనోభావాలను పరిగణలోకి తీసుకొని ఆదిమూలపు సురేష్‌ను కొండేపి నియోజకవర్గం నుంచి తప్పించి యర్రగొండ పాలెం నియోజకవర్గానికి ఇన్‌చార్జిగా నియమించాలని వారు పార్టీ అధినేతకు డిమాండ్ చేశారు.

ఒంగోలులో ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ శాఖ ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ తన 10వ శాఖను ఒంగోలులో గురువారం ప్రారంభించింది. కంపెనీ రాష్ట్రంలో విస్తరణలో భాగంగా తన 10వ శాఖను ఒంగోలులో ప్రారంభించింది. దేశవ్యాపితంగా ఈ పాటికే ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి 200 శాఖలు ఉన్నాయి. కంపెనీ స్థానిక కమ్యూనిటీ కి విస్తృత శ్రేణి గృహరుణాలు, గృహ అభివృద్ధి రుణాలు, కార్యాలయ ప్రాంగణం కోసం రుణాలు, గృహాల ఈక్విటీ రుణాలు, లోన్ ఎగెనెస్ట్ ప్రాపర్టీ రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ విస్తరణ ప్రణాళికపై ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి ఎండి,సిఇఓ అనురుద్ కమానీ మాట్లాడుతూ కంపెనీ విస్తరణ వ్యూహంలో ఉత్సాహ పూరితమైన హౌసింగ్ మార్కెట్ రాష్ట్రాలపై దృష్టి సారించామన్నారు. ఐసిఐసిఐ హెచ్ ఎఫ్‌సి వివిధ రకాలైన వినూత్న హోమ్‌లోన్ ఉత్పత్తులను అందిస్తుం దన్నారు. గృహ రుణాలతో పాటు, ఆస్తిపై రుణం, గృహ మెరుగుదల రుణాలు ఇతర ఆర్థిక రుణాలు అందిస్తుందన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్ దస్తావేజులు పోయినవి

సంతనూతలపాడు గ్రామానికి చెందిన **తన్నీరు చిన్నమ్మాయి, W/o. వెంకటేశ్వర్లు, (లేట్) తన్నీరు అంకయ్య S/o. అంకమ్మ (లేట్)** అనువార్లకు చెందిన స్థానిక గంగవరం రెవెన్యూ పరిధిలోని డాక్యుమెంట్ **రిజిస్టర్ 811/1926**లో ఎ 1-50 సెంట్లు అలాగే **144/1929**లో ఎ 1-90 సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ దస్తావేజులు తీసుకొని రుణ సహాయం పొందుటకు ఇంటి దగ్గర నుంచి ఆటోలో వస్తుండగా మార్గ మధ్యలో జారిపోయినవి దొరికినయెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరు.

అందించవలసిన చిరునామా:
తన్నీరు చిన్నమ్మాయి,
సంతనూతలపాడు గ్రామం,
వడ్డే పాలెం ఇంటి నెంబర్ 7-106
ఫోన్ నెంబర్:-9182948915

IN THE COURT OF THE VIITH ADDITIONAL DISTRICT JUDGE COURT : : ONGOLE

EP No. 417 / 2022
IN
ARBITRATION CASE NO : 137 / 2021

Between:-
M/s. Shriram City Union Finance Ltd., Ongole
Rep.by its G.P.A. Holder P. Sreenu Basha,
S/o. Khasim Khan, aged about 47 years,
R/o.Ongole. D.Hr./Claimant
Vs
Dwarshala Ramana Reddy & 2 Others ....J.Drs./Respondents

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టు నందు **తేది. 04-01-2023** న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్థిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు **ది. 04-01-2024** న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్థి షెడ్యూలు : Item No.1 : Prakasam District- Ongole Registration District - Santhanuthalapadu sub District Ongole Corporation Area Pernamitta Grama Panchayathi and Village Accounts Sy.No.112 out of an extent of Ac 26.43 cents site measuring East to West 31 ft, North to South 72 ft total extent of 2232 sq.ft or 248 sq yards or 207 sq mts **bounded by : East** : Site sold to others by kasu vara prasad rao, **West** : Site of D. Sai Krishna, **North** : 20ft wide Road, **South** : Site Sold to Others by kasu Vara Prasad Rao.

DHR VALUE : 15,00,000/-
AMINA VALUE : 9,00,000/-
HEARING DATE : 04-01-2024
FURTHER HEARING : 11-01-2024

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.

వైద్య శిబిరాలతో గ్రామస్తులకు మేలు..శివప్రసాదరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దొనకొండ: గ్రామాల ప్రజలకు వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చే శిబిరాలతో మేలు జరుగుతుందని దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద రెడ్డి తెలిపారు. స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఒంగోలు కిమ్స్ వైద్యశాల వారి సౌజన్యంతో ప్రభు చారిటబుల్ డెవలప్ మెంట్ సొసైటీ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రైల్వే వైద్యులు ప్రకాష్, కిమ్స్ వైద్యులు అశోక్, ఉదయ్, కార్తీక్, కంటి, దంతవైద్య నిపుణులు 331 మంది నిర్వహించి అవసరమైన వారికి ఈసీజీ, మందులను పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులతో శిబిరాన్ని ఏర్పాటు చేసిన ప్రభుదాసుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా శివప్రసాద రెడ్డిని పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎస్.సాంబశివరావు, వైసీపీ మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, మాజీ ఎంపీపీ ఏ.విజయనిర్మల, పి.ఇమ్రాన్‌ఖాన్, ముజాయిద్, రహమత్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని ఇమ్మడి చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ప్రమోషన్ మీద ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస రావుని రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్ భాష ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో మెరుగైన ఫలితాలు తీసుకుని వస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

అగ్రిగోల్డ్ బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-దర్శి : అగ్రీ గోల్డ్ బాధితులను ఆదుకోవాలని దర్శి పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు అన్నారు. బుధవారము దర్శి మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణలో అగ్రిగోల్డ్ నాయకుడు పి.నరసయ్య అధ్యక్షతన అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్ష శిబిరంను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని, వీరిలో 70 శాతం మందికి పదివేల రూపాయల నగదు, 20వేల రూపాయల లోపు నగదులను ప్రభుత్వము అగ్రిగోల్డ్ బాధితులకు జమ చేయడం జరిగిందని, మరో 30 శాతం మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని విరంత నిరుపేద కుటుంబీకులని విరికి కూడ అగ్రిగోల్డ్ నిధులను పంపిణీ చేయాలని తెలిపారు. సిహెచ్ ప్రసాదరావు, ఎస్ వెంకటేశ్వర్లు, జే గురవయ్య,ఏపీసి రావు, ఏ వీరాంజనేయులు, ఎస్ వెంకటేశ్వర్లు, ఏ వెంకటరెడ్డి,ఎమ్ రామయ్య, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం చేయని సమావేశాలు ఎందుకు

విశాలాంధ్ర-కంభం : కంభం గ్రామపంచాయతీ పరిధిలో సాధారణ సమావేశాన్ని బహిష్కరించిన వార్డు మెంబెర్లు, వార్డు మెంబెర్లు మాట్లాడుతూ కంభం గ్రామపంచాయతీ పరిధిలో వార్డు సభ్యులు తమ తమ వార్డులలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తెలిపిన, పరిష్కరించ లేదని గురువారం కంభం గ్రామ పంచాయతీ సమావేశాన్ని బహిష్కరించారు, ముఖ్యంగా గత మూడు సంవత్సరాలుగా పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్య, దోమల బెడద, నీటి సౌకర్యం తదితర సమస్యలపై అధికారులు మరియు సర్పంచ్ స్పందించడం లేదని తెలిపారు. ఈ సమావేశాన్ని వాయి దా వేశారు. 3 వ వార్డు సభ్యు రాలు కదం. స్వర్ణలత బాయి, 4వ వార్డు మెంబెర్ బోతలపాటి. వెంకటేశ్వర్లు, 5వ వార్డు మెంబెర్ షేక్. ఇబ్రహీం,7 వ వార్డు షేక్.అతార్ హుస్సేన్ (దాదా) 9వ వార్డు సభ్యురాలు కంఠ. రంగలక్ష్మి 13 వ వార్డు సభ్యురాలు నల్లబోతుల.వెంకటమ్మ 14వ వార్డు సభ్యురాలు షేక్. చాంద్ బీ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం నిర్వహిస్తున్న చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల పరిధిలోని చిన్న దోర్నాల సబ్ సెంటర్ నందు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల వైద్యాధికారులు డాక్టర్ సాయి ప్రశాంతి, డాక్టర్ యజ్ఞిక్ మరియు వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి నారాయణ మరియు డాక్టర్ కళ్యాణి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సంపూర్ణ వైద్య పరీక్షలు, నిర్వహించి,గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. హెల్త్ అసిస్టెంట్ భరత్ భూషణ్ మరియు ల్యాబ్ టెక్నీషియన్ ఎస్ శ్రీనివాసులు చే రక్త పరీక్షలు నిర్వహించి, వారికి మందులు పంపిణీ చేయడం జరిగింది. బాలింతాలు తీసుకో వలసిన జాగ్రత్తల గురించి వివరించారు. హెల్త్ సూపర్వైజర్ కే పద్మావతి, ఎస్తేర్ రాణి, రాణి,వెంకట లక్ష్మిఆశా కార్యకర్తలు, పాలొగొన్నారు.

ప్రెస్‌క్లబ్‌ను ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకుల వినతి



విశాలాంధ్ర-గిద్దలూరు : నియోజకవర్గ కేంద్ర మైన గిద్దలూరులో ప్రెస్ క్లబ్‌ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు గురువారం బీజేపీ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు కొన్ని సంవత్సరాల కిందట నుంచి ప్రెస్ క్లబ్ సంగతి నాయకులకు అధికారులకు ముఖ్యంగా సమాచార సిబ్బందికి తెలుసు కానీ ఈ విషయంలో అధికారులు కానీ నాయకులు కానీ సమాచార సిబ్బంది కానీ ఎటువంటి పురోగతి సాధించలేదు. వైసీపీ నాయకులుచోటా నాయకులు మరియు సమాచార సిబ్బంది మరియు సమాచారా నాయకులు ప్రతి సంవత్సరం సమాచార సిబ్బంది దగ్గర డబ్బులు వసూలు చేస్తూ ఏమి చేయలేకున్నా బీజేపీ నాయకులు ముందుకు రావడం మిగతా రాజకీయ నాయకులకు సమాచార నాయకులకు చెంపపెట్టు వంటిదని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ రేసులో పెరిగిపోతున్న స్థానిక ఆశావాహులు

విశాలాంధ్ర నాగులుప్పలపాడు :- రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి స్థానికత అంశం తెరపైకి వచ్చింది స్థానికంగా ఉండే కొందరు నాయకులు తమకు టికెట్ కేటాయించాలని స్థానికత వాణి గట్టిగా వినిపిస్తున్నారు గతంలో వలస నాయకులను ప్రోత్సహించి పార్టీ దెబ్బ తినడంతో పాటు నాయకుల మధ్య సమన్వయం లోపించిందని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఈ నియోజక వర్గంలో నుండి 2014లో స్థానికేతరుడైన ప్రస్తుత మంత్రి ఆదిమూలపు సురేష్ కు టికెట్ కేటాయించడంతో ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన స్థానికులకు స్థానిక నాయకత్వానికి ఏమాత్రం ఉపయోగపడలేదన్నారు 2019లో మళ్లీ స్థానికేతరుడైన టీజర్ సుధాకర్ బాబుకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆయన ఎమ్మెల్యేగా గెలుపొందటం జరిగింది. అనంతరం పరిణామాలతో ఎమ్మెల్యే సుధాకర్ బాబు స్థానిక నాయకత్వానికి అసలు పెట్టి నాయకులు మధ్య అంతర్గత విభేదాలను సృష్టించి పార్టీని సైతం భ్రష్టు పట్టించాడని సొంత పార్టీ నాయకులే విమర్శించటం జరిగింది .గతంలో కసుకుర్తి ఆదెన్న, పాలపర్తి డేవిడ్ రాజు దారా సాంబయ్య లు స్థానికత పేరుతో ఎమ్మెల్యే టికెట్ దక్కించుకొని గెలిచి స్థానిక నాయకత్వానికి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడ్డారు. అటు తెలుగుదేశం పార్టీ నుండి ఇక్కడి ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికేతరుడైన బియన్ విజయ్ కుమార్ రెండుసార్లు తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి ఓటమి చెందడం జరిగింది వాటన్నిటినీ గుర్తు చేస్తున్న స్థానిక ఆశావాహులు వచ్చే ఎన్నికల్లో స్థానికులకే టికెట్ కేటాయించాలని దానివల్ల పార్టీకి పార్టీ కేడర్ కు అన్ని విధాల మేలు జరుగుతుందని అంటున్నారు. స్థానికత ఆధారంగా మంచి నాయకుడిని పార్టీ అధిష్టానం గుర్తించి టికెట్ కేటాయించాలని పలువురు ఆశావాహులు కోరుతున్నారు.

తెరపైకి స్థానికత ఆశావాహులు :-

సంతనూతలపాడు నియోజక వర్గంలో నుండి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి స్థానికులకు టికెట్ కేటాయించాలని పలువురు ఆశావాహులు కోరుతున్నారు. అందులో భాగంగా స్థానికత వాదన తెరపైకి వస్తుంది స్థానికత కోటాలో మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు బత్తుల ప్రసన్న కుమార్, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు విశ్రాంత ఇరిగేషన్ ఉద్యోగి వారా వీరరాజు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న తాళ్లూరి నరసింహారావు, లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్ ఆశావాహులు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పావులు కదుపుతున్నారు.

నిర్దేశించిన గడువులోగా అర్జీలను పరిష్కరించాలి - కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా అర్జీలన్నింటినీ పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ, ఇందుకోసం వచ్చిన అర్జీల పరిష్కారంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఆయన ప్రకాశం భవనంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 26వ తేదీ నాటికల్లా పరిష్కరించాలని ఎన్నికల కమిషన్ గడువు పెట్టినట్లు చెప్పారు. ఈ గడువులోగా పరిష్కరించాల్సిన అర్జీలు 72 వేల వరకు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆన్లైన్లో వచ్చిన అర్జీని పరిశీలించి పరిష్కరించడానికి 7 రోజుల తరువాతే అవకాశం (ఎనబుల్) ఉంటుందన్నారు. ప్రస్తుతం పరిష్కరించాల్సిన 72 వేలలో సుమారు 50 వేల అర్జీలు ఇంకా ఎనబుల్ స్థాయికి రాలేదన్నారు. ఏదేమైనా ఈ అర్జీలన్నింటినీ ఈ నెల 26 నాటికి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పుల కోసం అర్జీలు పెట్టుకోవడం నిరంతర ప్రక్రియ అని చెప్పారు. 9వ తేదీ తరువాత వచ్చిన అర్జీలను కూడా పరిష్కరించి అనుబంధ ఓటర్ల జాబితా పబ్లిష్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డి.ఆర్.ఓ. శ్రీమతి ఆర్.శ్రీలత, రాజకీయ పార్టీల ప్రతినిధులు దామరాజు క్రాంతి కుమార్ (వైసీపీ.), స్వరూప్ (టీడీపీ), బి. రాజశేఖర్, జి.సత్యనారాయణ (బీజేపీ), రసూల్ (కాంగ్రెస్), జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఎంపీడీవోగా శంకరరావు బాధ్యతలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి శంకరరావు గురువారం నూతన బాధ్యతలు స్వీకరించారు. ముండ్లమూరులో పని చేస్తున్న ఇన్చార్జి ఎంపీడీవో ఎస్ వి ఎల్ హనుమంతరావు బదిలీపై దర్శికి వెళ్లారు. ఆయన స్థానంలో కురిచేడులో ఎంపీడీవో గా పని చేస్తున్న బి శంకరరావు బదిలీపై ముళ్ళమూరుకు విచ్చేశారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సిబ్బంది సహకరించాలన్నారు.

అంగన్వాడీలపై అక్రమ కేసులు పెట్టటం దుర్మార్గం

-టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర వ్యాపితంగా చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిదుతున్న అంగన్వాడీలపై ప్రభుత్వ దాష్టికం దుర్మార్గమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు అన్నారు.ఒంగోలు నగరంలోని ఐసీడీఎస్ కార్యాలయం నందు అంగనవాడి కార్యకర్తలు చేస్తున్నా సమ్మె కు మద్దతుగా పాల్గొని మాట్లాడిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ చిన్నారులను ఆరోగ్యవంతంగా మరియు మంచి పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తరమైన బాధ్యత నిర్వర్తిస్తున్న అంగన్వాడీలపై అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరం, వారు చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం.మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈ అక్రమ కేసులు ఎత్తేస్తాం,అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తాం అని వారికి హామీ ఇవ్వడం జరిగినది. టీడీపీ అంగనవాడి విభాగల అధ్యక్షులు ఉప్పలపాటి నాగేంద్రమ్మ, కొఠారి నాగేశ్వరావు, బండారు మదన్, పి వెంకటేశ్వరెడ్డి,పి హగీయ్యరాజు,గడ్డం ఆదినారాయణ, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వ సభ్య సమావేశంలో సర్పంచుల ఆగ్రహం

విశాలాంధ్ర-తర్లుపాడు : దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అని పెద్దల నానుడి, కానీ ప్రస్తుతం పట్టుకొమ్మలాంటి పల్లెలను అభివృద్ధి పదంలో నడిపేందుకు గ్రామానికి ప్రధమ పౌరుడిగా సర్వాధికారాలు కలిగినటువంటి ఒక గ్రామ సర్పంచి ఉంటాడు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో సర్పంచుల స్థానంలో ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని. దీంతో గ్రామ సర్పంచులకు ఎలాంటి విలువ లేకుండా పోయిందని, పంచాయ తీల అభివృద్ధి కోసం లక్షల రూపాయలు అప్పులు చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న తరుణంలో సర్పంచులు చేసిన పనులకు సరిపడ నిధులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని సర్పంచుల సంఘం అధ్యక్షుడు మరియు కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్‌తో పాటు పోతలపాడు గ్రామ సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, జగన్నాథపురం గ్రామ సర్పంచ్ గంట వెంకటరెడ్డి, మీర్జాపేట ఎంపీటీసీ దేవి రెడ్డి పార్వతి పలువురు సర్పంచులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు వెన్నా ఇందిరా, మండల సింగిల్ విండో అధ్యక్షుడు కుందురు సత్యనారాయణ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఆర్ అండ్ బి శాఖాధికారి వెంకటేశ్వరరెడ్డి, హౌసింగ్ ఏఈ నిర్మల బాబు, సెక్రటరీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరుకున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె

- మోకాళ్ళ పై కూర్చొని నిరసన వ్యక్తం చేసిన మహిళలు
- సమ్మెకు మద్దతు ప్రకటించిన టిడిపి మాజీ ఎమ్మెల్యే కందులతో పాటు యు టి ఎఫ్ జిల్లా కమిటీ

విశాలాంధ్ర-మార్కాపురం : న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని, ఐసి డి ఎస్ కు బడ్జెట్ పెంచాలని, పిల్లలు గర్భిణీ బాలింతలకు మెరుగైన సేవలు అందించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటి యుసి, సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కార్యక్రమం గురువారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం జరిగింది. సమ్మెకు మద్దతుగా టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నా వెంకట రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కే కాసిం, సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె ఎం రఫీలు దీక్షా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతును అందించారు. నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఒకవైపు చాలీ చాలని వేతనాలతో మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో కొనుగోలు చేయలేక అంగన్వాడి వర్కర్స్ అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో వేతనాలు పెంచాలని ఎన్నో సంవత్సరాల నుంచి న్యాయ సమ్మతంగా ఆందోళన చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోవడం దారుణమని విమర్శించారు. మరో మూడు మాసాల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రాగానే అంగన్వాడీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు సుప్రీంకోర్టు ఉద్యోగులకు కనీస వేతనం రూ 26,000లు ఉండాలని ఆదేశించినప్పటికీ ప్రభుత్వం ఆదేశాలను పెడ చెవిన పెట్టిందని విమర్శించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి రుబెన్, జిల్లా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు టి రేణుక దేవి, ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, సిఐటియు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు లలిత కుమారి, కె ప్రభావతి, ఎం రమాదేవి లు పాల్గొన్నారు.

దేశంలో ఆయుష్ హెల్త్, వెల్ నెస్ సెంటర్లు పెంపు పై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరు చేసిన ఆయుష్ హెల్త్ మరియు వెల్ నెస్ సెంటర్లు, పనిచేయుచున్న సెంటర్లు, వైద్య సేవలు పొందుచున్న రోగులు, ఆంధ్రాలో సమగ్ర అయుష్ వైద్యశాల ఏర్పాటు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు.దీనికి కేంద్ర అయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమాధానమిస్తూ ప్రజలు అయుష్ సూత్రాలు, ఆభ్యాసాలు కలిగి, ఆయుర్వేద, నేచురోపతి, యునాని, సిద్ధ, సోవా, రిగ్పా మరియు హోమియోపతి మందుల యోగా కార్యకలాపాలద్వారా వ్యాధి భారాన్ని తగ్గించుకొని స్వీయ రక్షణ పొందడమే ఈ సెంటర్ల ప్రధాన లక్ష్యమని తెలిపారు. నేషనల్ అయుష్ మిషన్ వారి "కేంద్ర ప్రాయోజిత పథకం" క్రింద రాష్ట్రాల వార్షిక కార్యాచరణ ప్రణాళికల అనుసరించి దేశంలో 12,500 అయుష్ సదుపాయాలను ఆయుష్ హెల్త్ మరియు వెల్ నెస్ సెంటర్లుగా స్థాయి పెంపుదలకు ఆమోదించగా, 8,168 స్థాయి పెంపుదల జరుగగా, ఆంధ్రప్రదేశ్ లో 203 ఆమోదించగా, 126 స్థాయి పెంపు జరిగిందని తెలిపారు. ఆయుష్ వైద్యశాలలకు డాక్టర్లు, సిబ్బంది, శిక్షణ, మౌలిక సదుపాయాల, పరికరాలు, ఫర్నిచర్ మరియు మందులను కేంద్ర ఆరోగ్య - కుటుంబ సంక్షేమ మరియు అయుష్ శాఖలు సమకూర్చునని కేంద్ర మంత్రి తెలియజేశారు.

వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయి

- గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల
- పసుపు సైనికులతో దద్దరిల్లిన కొమరోలు
వేలాదిమంది కార్యకర్తలతో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కొమరోలు : రాష్ట్రంలో దుర్మార్గపు పాలన చేస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లాయని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయి బాబు గారితో కలిసి కొమరోలు పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేలాదిమంది టీడీపీ జనసేన కార్యకర్తలతో కలిసి సభా ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అబద్దపు హామీలతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి బటన్ నొక్కుడు తప్ప రాష్ట్రంలో సంక్షేమం లేదన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశానని, కొమరోలు మండలంలో బీసీ భవనం, మినీ స్టేడియం, నిర్మాణాలకు నిధులు మంజూరు చేశానని, గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, త్రాగునీటి సమస్య పరిష్కరిం చానని, అదే విధంగా ముస్లిం మైనార్టీలకు దులహన్ పథకం, సబ్సిడీ రుణాలు, అన్నీ వర్గాలకు న్యాయం చేశానాని మీకు ఏ కష్టం వచ్చిన మీకు అండగా ఉంటానని, రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలుగుదేశం జనసేనలకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు గారు, ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమల రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి వీరంరెడ్డి రాఘవరెడ్డి, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి గారు, గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, కొమరోలు తెలుగుయువత అధ్యక్షులు షేక్ నభి, మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, మాజీ ఎంపీటీసీ గోడి ఓబుల్ రెడ్డి, జనసేన కొమరోలు మండల పార్టీ అధ్యక్షులు గజ్జలకొండ నారాయణ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు మరియు నియోజకవర్గంలోని బీసీ నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సి నాయకులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా గోవింద కళాశాభిషేకాల వేడుక

- విశేష పూజలలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు,శిద్దా పాండురంగారావు దంపతులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : శ్రీ హరిహర క్షేత్రంలో ఏటా ఆనవాయితీగా చీమకుర్తి గోవింద భక్త జన బృందం సభ్యులు నిర్వహించే గోవింద కళాశాభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చీమకుర్తి ఇసుకవాగు కృష్ణ మందిరము నుండి మహిళలు కళశంలో పవిత్రమైన గంగా జలంతో శ్రీ హరిహర క్షేత్రంలో వరకు ప్రదర్శనతో తరలి వచ్చారు. గోవింద భక్త జన బృందం అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీమకుర్తికి చెందిన మహిళా భక్తులు, చిన్నారులు, గోవింద మాలా దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు,శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ వారి కుటుంబ సభ్యులు క్షేత్రములో వేంచేసి స్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మాజీమంత్రి శిద్దా రాఘవరావు,శిద్దా పాండురంగారావు దంపతులు,శిద్దా సుధాకర్, శ్రీవారికి విశేష పూజలు నిర్వహించి అభిషేకాలు నిర్వహించి స్వామి వారి ఆశీసులు అందుకున్నారు. ఆలయ అర్చకులు శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు,వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాలు, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు.ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరికృష్ణ శర్మ కృష్ణ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

వైభవంగా నగరోత్సవం :-

గోవింద భక్త బృందం అధ్వర్యంలో సాయంత్రము శ్రీ హరిహర క్షేత్రం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నగరోత్సవం కమనీయంగా సాగింది.గోవింద నామాలతో స్వాములు శ్రీవారిని చీమకుర్తి నగర వీధుల్లో నగరొత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళ వాయిద్యాలు,గోవింద స్వామి భక్తిపాటలతో చీమకుర్తి నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.చిన్నారులు జ్యోతుల ప్రదర్శన ఆకట్టుకుంది.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం

చిన్నారులను అభినందిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక పథకాలను అమలుపరుస్తూ గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలతో గ్రామాలు సర్వతో ముఖాభివృద్ధి జరుగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా తూర్పు గంగవరం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పుష్టికరమైన భోజన పదార్థాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే పలు దేశభక్తి నృత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చిన్నారుల దేశభక్తి నృత్య ప్రదర్శన అధికారులను, ప్రజాప్రతినిధులను, ప్రజలను అలరించాయి. అనంతరం వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే యుగ కీర్తి ,ఎంపీటీసీ గూడ సరస్వతీ ప్రభాకర్ రెడ్డి, ఎంఈఓ ఎల్ సుధాకర్ రావు, గ్రామ కార్యదర్శి, ప్రకృతి వ్యవసాయ సాగు మండల ఇంచార్జ్ పి నరసింహులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోగా కుసుమ కుమారి

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలానికి నూతన ఎంపీడీవోగా కే కుసుమ కుమారి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈమె దర్శి ఎంపీడీవోగా పని చేస్తూ బదిలీపై కురిచేడుకు వచ్చినట్లు తెలిపారు. కురిచేడు ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న శంకర్‌రావును ముండ్లమూరుకు బదిలీ చేశారు.

అంగన్వాడీ తాళాలు పగులగొట్టి స్వాధీనం చేసుకున్న అధికారులు

విశాలాంధ్ర-పీసీపల్లి : ఓవైపు న్యాయ పరమైన డిమాండ్ల కోసం అంగన్వాడీల ధర్నా చేస్తున్న తరుణంలో మరోవైపు తాళాలు పగలగొట్టి అంగన్వాడీ కేంద్రాలను పంచాయతీ సెక్రెటరీలు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది మహిళా పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. రెవిన్యూ అధికారులు అంగన్వాడి సెంటర్లకు తాళాలు పగలగొట్టి మహిళా పోలీసులకు తాళాలు అందజేశారు. ప్రభుత్వం న్యాయం చేయలేకానీ అన్యాయం చేయకూడదని హితవు పలికారు. తాళాలు పగలగొట్టిన సమ్మె ను మాత్రం విరమించేది లేదని తమ డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందని రానున్న రోజుల్లో సమ్మెను ఉధృతం చేస్తామని అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తెలిపారు.

నేడే స్పందన కార్యక్రమం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో నేడే స్పందన కార్యక్రమం నిర్వహించబడు తుందని తహసిల్దార్ ఏ వేణుగోపాలరావు తెలిపారు. తహసిల్దార్ వేణుగోపాలరావు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని నేడు దోర్నాలలోని బొగ్గరపు కళ్యాణ మండపంలో స్పందన కార్యక్రమం నిర్వహించబడని, కనుక ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే స్పందన కార్యక్ర మంలో అర్జీలు ఇచ్చుకో వచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహల్దార్ వేణుగోపాలరావు తెలిపారు.

వేలం పాటల ద్వారా నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.54,81,500

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవ స్థానంలో వివిధ రకాలకు చెందిన 1,2,2024 నుంచి 31.01.2025 వరకు సంవత్సర కాలం దేవస్థానం పరిధిలో గురువారం బహిరంగ వేలం పాట లు నిర్వహించగా మొత్తం 13 పాటలకు 54,81,500 వచ్చి నట్లు దేవస్థానం ఈఓ జి రమణారెడ్డి తెలిపారు. వీటిలో కొబ్బరికాయలు, పూజా ద్రవ్యములు అమ్ముకొనుటకు 8,05, 000, ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్ముటకు రూ.5,07,000, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకొనుటకు రూ.3,77,000, కూల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు రూ.1,95,000, వాహన పార్కింగ్ రుసుం వసూలుకు రూ.4,,70,000, గ్యాస్ పొయ్యిలు అద్దెకు ఇచ్చు కొనుటకు రూ.3,40,000, చిల్లర సరుకులు అమ్ముకొనుటకు రూ.2 లక్షలు, ఫలహార శాల నడుపుకొనుటకు రూ.3,15, 000, పండ్లు, పూలు అమ్ముకొనుటకు రూ.77,000, వడి బియ్యం ప్రోగు చేసుకొనుటకు రూ.1,10,000 భక్తుల పాద రక్షలు భద్రపరుచుకొనుటకు రూ.9,500, తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కు రూ.18,25,000 మొత్తం 54,81,500 వచ్చినట్లు ఈఓ. గణపం రమణారెడ్డి తెలిపారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం రూ.8,22,800 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. వ్యవస్థాపక ట్రస్ట్ బోర్డుచైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, కందుకూరు దేవస్థానం డివిజన్ పర్యవేక్షకులు, వేలంపాట దారులు పాల్గొన్నారు.

3వ రోజు అంగన్వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26,000/-లు ఇవ్వాలని ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ డిమాండ్ చేశారు. అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా 3వ రోజు దోర్నాల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద వద్ద జరిగిన ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణా ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని చెప్పిన సి.యం. జగన్ మోహన్‌రెడ్డి వాగ్దానం నెరవేర్చకపోగా అడిగిన అంగన్వాడీలపై నిర్బంధాన్ని అమలు చేస్తూ బెదిరిస్తున్నారని విమర్శించారు. 30సంవత్సరాలు పైగా సేవలందించిన అంగన్వాడీలకు రిటైర్మెంట్ తర్వాత 3 లక్షలు,వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈధర్నా కార్యక్రమానికి యూనియన్ నాయకులు అజిత అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమానికి సిఐటయు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ అంగన్వాడి యూనియన్ నాయకులు వై సుబ్బమ్మ బి భారతి ఎస్.కె ముంతాజ్ శ్రీలత, వెంకటలక్ష్మి, కాశిశ్వరి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి రాజీనామాల పర్వం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన మంత్రి డాక్టర్ డాక్టర్ సురేష్‌ను కొండేపి నియోజకవర్గానికి నియమించడం పట్ల నాయకులు కార్యకర్తలు మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమయ్యారు. నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల, సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు తమ పదవులతో పాటు పార్టీకి కూడా రాజీనామా చేశారు. ప్రజలకు అండగా నిలుస్తూ అహర్నిశలు శ్రమించిన మంత్రి సురేష్‌ను స్థానభ్రంశం చేయడం పట్ల కార్యకర్తలు ఆక్రోసానికి గురివుతున్నారు.

జగన్ తోనే ప్రజా సంక్షేమ పాలన

విశాలాంధ్ర-కనిగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సంక్షేమ పాలన అభివృద్ధి జరుగుతుందని జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి అన్నారు గురువారం కనిగిరి మండలం తాళ్లూరు గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మరోసారి జగనన్నకు అవకాశం ఇవ్వాలని వైసీపీ ప్రభుత్వానికి మద్దతు పలకాలన్నారు. మండల కో ఆప్షనల్ సభ్యులు షేక్ రహీం బాషా, వాలంటీర్లు సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.